

## క్యాతన పల్లి మున్సిపాలిటీ లో పలు వార్డుల్లో పర్యటించిన చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి

జనసముద్రం న్యూస్ జనవరి 21 జైపూర్:

మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పర్యటించారు. 25 లక్షల డిఎంఎఫ్టీ నిధులతో బస్ షెల్టర్,వాకింగ్ ట్రాక్,సైడ్ డ్రెయిన్స్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ వివేక్ మాట్లాడుతూచెన్నూరు నియోజకవర్గం లో 100 కోట్లతో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. టిఎఫ్ఐడిసి ద్వారా నిధులు తీసుకొచ్చి నియోజక వర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని,40 కోట్లతో అమృత్ స్కీమ్ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి అని, త్వరలో త్రాగు నీటి ఇబ్బందులు తొలగిపోతాయి. చెన్నూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలియజేశారు.



## ప్రజా పాలన దరఖాస్తుల లో భాగంగా నేటి నుండి గ్రామ సభలు ప్రారంభం

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ 21:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మళ్లీ మొదలుపెట్టిన ప్రజా పాలన దరఖాస్తులలో భాగంగా నేటి నుండి గ్రామ సభలు ప్రారంభం అయ్యాయి. రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాల జాబితాలో పేరు లేని లబ్ధిదారులు కొత్తగా దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం ఇస్తోంది. ఈ సభలలోనే నాలుగు పథకాలకు సంబంధించి లబ్ది దారుల ఎంపిక, కొత్త దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ జరగనుంది. ఈ సందర్భంగా మహేశ్వరం జోన్ పరిధిలోని రావిరాల, జల్పల్లి లేమూరు గ్రామసభల సమావేశాలను రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. గ్రామ సభలలో పాల్గొనే ప్రజలకు, దరఖాస్తులు పెట్టుకునే లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ తో పాటు డిసిపి సునీత రెడ్డి మరియు ఇతర అధికారులు ఉన్నారు.



## పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జనవరి 21

కమలాపూర్ మండలంలో పర్యటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలపై మండలిలో ధనవంతుగా పోరాటం చేస్తానని అన్నారు ప్రశ్నించే గొంతుకను మండలికి పంపిస్తే పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు కట్టబద్రుల సమస్యలు తెలిసిన వాడిని మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు విద్యావంతులు మేధావులకు వేదికగా శాసన మండలి మార్చాలని లక్ష్యంతో ముందుకొస్తున్నానని నన్ను గెలిపిస్తే నాదైన శైలిలో మార్పు చేసి చూపెడతానని అన్నారు గతంలో గెలిచిన ఏ అభ్యర్థి నిరుద్యోగులకు న్యాయం చేయలేదని తెలంగాణలోని నిరుద్యోగులు ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు నైపుణ్యాభివృద్ధిలో రాణించేలా కృషి చేస్తానని అన్నారు రాష్ట్రంలో డిగ్రీ పీజీ ప్రైవేట్ కళాశాల ఫీజు రియంబర్స్మెంట్ విద్యార్థుల స్కాలర్షిప్ బకాయిలు విడుదల కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని అన్నారు రాబోవు పట్టభద్రుల ఎన్నికల బరిలో ఉన్న తనకు అన్ని వర్గాల నుండి మంచి స్పందన లభించిందని కచ్చితంగా గెలుస్తున్నానని మరోవైపు ట్రస్మా బలపరిచిన వ్యక్తిగా ప్రైవేట్ స్కూల్లో సమస్యలు తెలిసిన వ్యక్తిగా మీ ముందుకు వస్తున్నానని అన్నారు ఈ కార్యక్రమంలో హసన్ పర్తి జోన్ జనరల్ సెక్రటరీ తుముల దేవేందర్ ,కమలాపూర్ ట్రస్మా అధ్యక్షులు కాసూరి రామ్మూర్తి,ట్రస్మా గౌరవ అధ్యక్షులు ప్రేమ్ చందర్, ట్రస్మా సభ్యులు చల్లూరి ప్రభాకర్, భాస్కర్, రమేష్ ,మధుబాబు తదితరులు పాల్గొన్నారు

## అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయి : గొడిశాల రామనాథం.

జనసముద్రం న్యూస్,పినపాక, జనవరి 21.

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుతోనే పేద ప్రజలకు న్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ పినపాక మండల అధ్యక్షులు రామనాథం అన్నారు. పినపాక మండలంలో జరుగుతున్న గ్రామసభలను కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పథకాలను నిజమైన లబ్ధిదారులకు అందజేయాలనే ఉద్దేశంతో అర్హులను గుర్తించే క్రమంలో చేసిన సర్వేలో భాగంగా ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమర్పించిన దరఖాస్తుల పరిశీలన తర్వాత స్థానిక సెక్రటరీల సహాయంతో చేసిన సర్వే ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించడం జరిగిందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలను అందజేయాలని ఉద్దేశంతో ప్రజా పాలన ప్రత్యేక గ్రామసభలలో జాబితాను ప్రకటించడం జరిగిందని, ప్రతి ఒక్క లబ్ధిదారుడికి న్యాయం చేయాలని, ప్రభుత్వ పథకాలు అందించాలని సదుద్దేశంతో స్థానిక అధికారుల ఆధ్వర్యంలో సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ అనేది నిరంతరంగా కొనసాగుతుందని, అర్హులైన లబ్ధిదారులు ఇంకా ఎవరైనా ఉంటే తమ



దరఖాస్తులను సంబంధిత అధికారులకు లేదా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లోని స్థానిక సెక్రటరీలకు ఇవ్వవచ్చని అర్హుల జాబితా ఇంతటితో ముగియలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షులు బషీరుద్దీన్, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు కొరస ఆనంద్, కొంబట్టిని శీను, సాంబయ్య, నవ్వాతి శ్రీను, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## 58 జీవోలో సర్వే చేసిన పేదల ఇండ్లకు పట్టాలు ఇవ్వాలి సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డిమాండ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 21

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో 58 జీవోలో సర్వే చేసిన పేదల ఇండ్లకు వెంటనే పట్టాలు ఇవ్వాలని ఇంటి నెంబర్లను కేటాయించాలని కరెంటు సౌకర్యం కల్పించాలని రోడ్లు డ్రైనేజీ స్కూలు తదితర మౌలిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా అనంతరం పై డిమాండ్లతో కూడిన వినతి పత్రం అదనపు కలెక్టర్ లెనిన్ వత్సాల్ టోపో కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. అనంతరం ధర్నాకు సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కామ్రేడ్ బట్టు చైతన్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలావత్ లింగన్న మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిలో ఇండ్లు నిర్మాణం చేసుకొని నివాసం ఉంటున్న ప్రతి పేదవాడికి టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకున్న ప్రతి పేదవాడికి పట్టాలు ఇస్తామని 58 జీవోను తీసుకురావడం జరిగింది. 58 జీవోలో గుడిసెలు వేసుకున్న ప్రతి పేదవాడు అప్లై చేసుకోగా నాటి ప్రభుత్వం 58 జీవో కింద పేదల ఇండ్ల సర్వేలు నిర్వహించింది కోడ్ అసెంబ్లీ ఎన్నికల కోడ్ ముందుగా కొంత మందికి అనగా 30 శాతం మందికి పట్టాలను అందించింది. మిగతా వారికి పట్టాలు నేటికీ అందకపోవడంతో వారికి ఇంటి నెంబర్లు కేటాయించ బడలేదు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ఫలాలు పేదవాడికి అందడం లేదు. కాలనీలలో కరెంటు సౌకర్యము మంచినీటి సౌకర్యము , రోడ్లు సైడ్ కాలువలు సౌకర్యం పిల్లల స్కూలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు రెవెన్యూ అధికారులు పట్టాలు ఇస్తే మేము





ఇంటి నెంబర్లు కేటాయిస్తామని మున్సిపాలిటీ అధికారులు చెప్పడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వము వచ్చి సంవత్సర కాలం అవుతున్న పేదలు నివాసం ఉంటున్న ఇండ్లకు పట్టాలు ఇస్తామని హామీ చెప్పిన ఇప్పటికీ అమలు కావడం లేదు ఇప్పటికైనా కలెక్టర్ లాగిన్ లో ఉన్న పేదల పట్టాలను వెంటనే పేద ప్రజలకు అందించాలని వారు డిమాండ్ చేశారు ఇవ్వని ఎడల ఆందోళన తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు కార్యక్రమంలో పార్టీ డివిజన్,సబ్ డివిజన్ నాయకులు సామ పాపయ్య కుక్కముడి యాకయ్య సామ రజిత గుండెల కృష్ణ శివారపు శారద కుక్కమూడి అనిత కల్పన మునిత సోమయ్య మాలోత్ శ్రీను ముత్తయ్య కళ్యాణి వేణు తదితరులతోపాటు 200 మంది పేదలు పాల్గొన్నారు



## పెద్దపల్లి లో మన ఇంటి మన మందం మన పంట

( జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి జమ్మికుంట జనవరి 21)

గ్రామ నవ నిర్మాణ సమితి " జి ఎన్ ఎన్ ఎస్ కె వి కె ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టులో భాగంగా "మన ఇంటి మందం మన పంట"(ప్రకృతి వ్యవసాయం) అనే సంకల్పంతో రసాయన ఎరువులు వాడకుండా ప్రకృతి లో లభించే సహజ వనరులతో వ్యవసాయం చేయాలనే ముఖ్య ఉద్దేశంతో మన ఆరోగ్యాలను మనమే కాపాడుకోవాలని మన ముందు తరాలకు ఆదర్శంగా నిలవాలని దీని ముఖ్య ఉద్దేశం. ప్రకృతి వ్యవసాయం చేయడం వలన ప్రకృతి లో కాలుష్యం నివారించవచ్చు ఇందులో భాగంగా మంగళవారం జమ్మికుంట మండలం పెద్దపల్లి గ్రామంలో గూడూరి శ్రీనివాస్ రెడ్డి, జగ్గయ్యపల్లి గ్రామంలో కూలిపాక రవి అనే రైతులు ముందుకు వచ్చి ప్రకృతి వ్యవసాయంలో భాగమైనారు దీనిలో భాగంగా 20 గుంటల వ్యవసాయ భూమిలో జీవామృతం (ఆవు పేడ, ఆవు మూత్రం, బెల్లం, పప్పుల పిండి ,రసాయనాలు కల పని మట్టి లేదా పుట్ట మట్టి ) తయారు చేసి వాళ్ళ 20 గుంటల భూమికి పారించడం జరిగింది. దీనివల్ల భూమిలో ఉన్న మేలుచేసే సూక్మజీవుల సంఖ్య పెరిగి భూసారం పెరుగుతుంది. తద్వారా ఆరోగ్య కరమైన మరియు నాణ్యమైన పంట వస్తుంది. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ కన్సల్టెంట్ బూర్ల రమాకాంత్ ,ఫీల్డ్ స్టాఫ్ దోమ్మటి రామన్న, మామిడాల కోమల, బండారి కోమల మరియు రైతులు పాల్గొన్నారు



## లబ్ధిదారుల ఎంపికతో రసాభాసగా మారిన గ్రామసభలు.

జన సముద్రం న్యూస్, పినపాక, జనవరి 21.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,పినపాక మండల వ్యాప్తంగా 8 పంచాయతీలలో ప్రజాపాలన ప్రత్యేక గ్రామసభలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల అధికారులు నిర్వహించడం జరిగింది .ఆయా గ్రామసభలకు మండల స్థాయి ఉన్నత అధికారులు అధ్యక్షత వహించగా స్థానిక పంచాయతీ సెక్రటరీలు గ్రామ ప్రజలతో గ్రామసభలను నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా అన్ని గ్రామసభలలో కొత్త రేషన్ కార్డు అర్హుల జాబితా, ఇందిరమ్మ ఇండ్ల జాబితా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద అర్హులైన లబ్ధిదారుల వివరాలను గ్రామ ప్రజలకు చదివి వినిపించడం జరిగింది. లబ్ధిదారుల ఎంపికలో పలు అవకతవకలు జరిగాయని అసలైన లబ్ధిదారుల ఎంపికలో అధికారులు అలసత్వం వహిస్తూ సర్వేను సమగ్రంగా నిర్వహించలేదని పలు పంచాయతీలలో జరిగిన గ్రామసభల్లో ప్రజలు అధికారులతో వాగ్వాదానికి దిగారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగిందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన వారు ఎవరైనా ఉంటే తమ దరఖాస్తులను సంబంధిత శాఖ అధికారులకు సమర్పించాలని లేదా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో స్థానిక సెక్రటరీలకు అందజేయాలని తుది జాబితాను మరొకసారి పరిశీలించి జిల్లా కలెక్టర్కు పంపుతామని సర్ది చెప్పగా గ్రామస్తులు శాంతించారు.